**వ్యాకులతతో రోధించుచు వినయముతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లినచో, అతనితో ప్రార్థన చేసినచో అల్లాహ్ తఆలా ప్రార్థనలను వినునని అల్లాహ్ తఆలా కృపానుసారము మన అహ్మదీయులలోని చిన్నా పెద్దలందరికి తెలుసు. ఇతరులను కూడ ఆశ్చర్యములో ముంచెత్తు దుఆ ఆమోదిత కొన్ని సంఘటనలు సంభవించును.**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 26.01.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

దుఆ (ప్రార్థన) తత్వమును తెలుపుచు ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఒక బాలుడు ఆకలితో అలమటించుచు పాల కొరకు అల్లరి చేయుచు రోధించినప్పుడు తల్లి రొమ్ములో పాలు పొంగుతూ వచ్చును. బాలునికి దుఆ నామము తెలియకున్నను అతని రోధనలు పాలను ఎలా గుంజుకొచ్చెను? ఇట్లనిరి. కొన్నిసార్లు తల్లులు పాలు వున్నట్లు భావించకున్నను బాలుని రోధన పాలను గుంజుకొచ్చును. వారిట్లనిరి. మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినప్పుడు ఆ రోధనలు నిష్ప్రయోజనమగునా? కానే కావు. విచారము విద్వాంసులు, తత్వజ్ఞానులైన అంధులు ఏమియును చూడలేరు. బాలునికి తల్లితో గల బంధుత్వమును మానవుడు గుర్తుంచుకొని దుఆ తత్వము గురించి గమనించినచో అదెంతో సులభంగా అర్థమైపోవును. వ్యాకులతతో రోధించుచు వినయముతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లినచో, అతనితో ప్రార్థన చేసినచో అల్లాహ్ తఆలా ప్రార్థనలను వినునని అల్లాహ్ తఆలా కృపానుసారము మన అహ్మదీయులలోని చిన్నా పెద్దలందరికి తెలుసు. ఇతరులను కూడ ఆశ్చర్యములో ముంచెత్తు దుఆ ఆమోదిత కొన్ని సంఘటనలు సంభవించును. వివిధ నివేదికలలో పంపబడిన ఇటువంటి కొన్ని సంఘటనలను నేనిప్పుడు ప్రస్థావింతును.

నాజిర్ దావతె ఇలల్లాహ్ ఖాదియాన్ ఇట్లు వ్రాసిరి. హుశ్యార్ పూర్ జిల్లా అమీర్ ఇట్లు తెలిపిరి. కొన్ని సంవత్సరముల క్రితం వారి గ్రామము ఖుడాఅచ్చర్వాల్‌లో వర్షము పడనందున గ్రామస్థులు చాలా ఆందోళన చెందుచుండిరి. ఎందుకనగా బావుల నీరు కూడ చాలా క్రిందికి వెళ్లిపోయెను. అక్కడ ఎక్కువగా వున్న హిందువులు దుఆ చేయాలని ముఅల్లిమ్‌తో అనిరి. తూర్పు పంజాబ్‌లో ముఅల్లిమ్‌ను మియాఁ జీ అంటారు. అహ్మదీ ముఅల్లిమ్‌తో దుఆ కొరకు చెప్పినచో తప్పక వర్షము పడునని వారికి నమ్మకముండెను. కనుక మన ముఅల్లిమ్ మొదట వారికి ఇస్లామీ దుఆ సూత్రములను తెలిపెను. అనంతరం అల్లాహ్ తఆలా లక్షణములను వివరించి దుఆ చేయించెను. అహ్మదియ్య జమాఅత్ ఆ ముఅల్లిమ్ దుఆను అల్లాహ్ తఆలా ఆమోదించెను. అల్లాహ్ తఆలా తన కృపానుసారము రెండు మూడు గంటలలోనే భారీ వర్షము కురిపించి తను దుఆలను ఆమోదించునని సాక్ష్యమిచ్చెను. ఈ సంఘటన వలన అల్లాహ్ తఆలా కృపానుసారము గ్రామమంతటా మంచి ప్రభావము పడెను. అహ్మదీయుల దుఆల వలన వర్షము పడినదని గ్రామస్థులందరు బహిరంగంగా ఒప్పుకొనిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని చోట్ల వర్షము కురవడం అల్లాహ్ తఆలా సహాయము, ఆమోదమునకు సంకేతము కాగా మరి కొన్ని చోట్ల వర్షము ఆగిపోవడం దుఆ ఆమోదమునకు సంకేతమగును. ఇతరులు ఇస్లాం స్వీకరించినా స్వీకరించకపోయినా ఇస్లాం దేవుడు దుఆలను ఆమోదించునని అంగీకరింతురు.

గనీ బసావ్ ముఅల్లిమ్ అబ్దుల్లాహ్ గారిట్లు వ్రాసిరి. ప్రచారము కొరకు మేమొక గ్రామము సీన్‌చాంగ్ కాంగ్సాకు వెళ్లియుంటిమి. ప్రజలను సమావేశపరచి అహ్మదియ్య జమాఅత్ సందేశమందించితిమి. వారికి ప్రచారము చేయబడుచున్న సమయములోనే భారీ వర్షము మొదలయ్యెను. వర్షపు అల్లరి వలన నా ధ్వని ప్రజలకు అందడం

లేకుండెను. ఇక ప్రజలు లేచిపోవుదురని అనిపించుచుండెను. అప్పుడు నేనిట్లు దుఆ చేసితిని. ఓ అల్లాహ్! వర్షము కూడ నీదే, నేను అందించుచున్న సందేశము కూడ నీదే. కాని వర్షము వలన ఈ ప్రజలు నీ సందేశము వినడకుండా లేచి వెళ్లి పోయేటట్లున్నారు. ఇంకా వారిట్లు తెలిపిరి. దుఆ చేయగానే వెంటనే వర్షము ఆగిపోయెను. అక్కడ సుమారు 150 మందికి సందేశము అందించబడెను. సందేశమందించిన తరువాత అల్లాహ్ తఆలా కృపానుసారము అక్కడున్న వారందరు బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.

దుఆ చేసిన తరువాత వర్షము ఆగిపోయినందున మన ముఅల్లిమ్ విశ్వాసము ధృడపడెను. దుఆలను ఆమోదించే దేవున్ని కూడ అక్కడి ప్రజలకు చూపెను. దేవుడు ఎలా కనిపించునని ప్రజలంటారు. ఈ విధముగా తన శక్తులను ప్రదర్శించి అల్లాహ్ కనిపించును. వర్షము వలన లేచి పోయే వారు కూడ అల్లాహ్ తఆలా ఈ కృపను తిలకించి కూర్చొనడమే గాక నిజమైన ఇస్లాం అనగా అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఇప్పుడు వాతావరణములను వీడి దుఆ ఆమోదిత మరికొన్ని ఇతర సంఘటనలను తెలుపుతాను. మన దేవుడు వాతావరణములకు మాత్రమే దేవుడు కాదు. అతడు సర్వశక్తిమంతుడు, అన్ని రకాల దుఆలను ఆమోదించు దేవుడు. అతని లక్షణములను లెక్కించలేము. తన లక్షణముల వైభవమును అతడు చూపును.

బేనిన్ నుండి సంస్థ ముఅల్లిమ్ గారిట్లు తెలిపిరి. కొన్ని రోజుల క్రితం ఒక క్రొత్త అహ్మదీ వచ్చి నా భార్య పరిస్థితి చాలా క్షీణించినందున మురబ్బి గారు మా ఇంటికి రాగలరని కోరిరి. ముఅల్లిమ్ గారిట్లు తెలిపిరి. నేను నా భార్యను తీసుకొని వారింటికి వెళ్ళితిని. ఎందుకనగా వారి భార్యకు పురుటి నొప్పులు వచ్చుచుండగా తీవ్రమైన జ్వరము వచ్చెను. తీవ్ర జ్వరము వలన గర్భసంచి సకోచించి పిల్లవాడు పుట్టడం లేకుండెను. ఇంతకు ముందు రెండు సార్లు ఇలాగే జరిగినది. బాలుడు లేదా తల్లి ఇద్దరిలో ఒక్కరే జీవించే పరిస్థితి ఏర్పడెను. రెండు సార్లు కూడ వారు తల్లిని బ్రతికించుటకే ప్రయత్నించి, సంతానమును త్యాగము చేసితిరి. ఇప్పుడు మూడవ సారి కూడ ఇలాగే జరిగెను. ఇటువంటి పరిస్థితిలో మేము చికిత్సతో పాటు దుఆ కూడ చేస్తామని చెప్పి నేను అల్లాహ్ తఆలా లక్షణములను స్మరించుచు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంను గుర్తు చేసి దుఆ మొదలు పెట్టితిని. దుఆ ముగించిన తరువాత నేను ఫాతిహా అధ్యాయము చదివి నీళ్లలో ఊది ఆ స్త్రీకి త్రాగించితిని. ఈ విధముగా నేను రెండు మూడు సార్లు చేసితిని. ఊదిన నీళ్లను ఆ స్త్రీకి పంపించితిని. మూడవ సారి ఆమె భర్త వచ్చి అల్లాహ్ తఆలా నా భార్యను బ్రతికించెను, కుమారున్ని కూడ ప్రసాదించెనని సంతోషముతో తెలిపెను. తద్వారా అల్లాహ్ తఆలా కృపానుసారము అల్లాహ్ తఆలా ఉనికిపై, దుఆ ఆమోదము గురించి ఆ నూతన అహ్మదీ విశ్వాసము మరింత పెరిగెను. అప్పటి నుండి అతను కూడ స్వయముగా అతి సౌమ్యము, కలతతో దుఆలు చేయడం మొదలు పెట్టెను.

ఇండియాలోని కర్ణాటక రాష్ట్రము నుండి అక్కడి జిల్లా అమీర్ ఇట్లు వ్రాసిరి. అక్కడి ఒక జమాఅత్ సదర్ గారికి బ్రెయిన్ ట్యూమర్ అయినందున ఆసుపత్రిలో చేర్పించబడిరి. వీరి చికిత్స అసాధ్యము. శస్త్ర చికిత్స చేసేటప్పుడు ప్రాణము పోయే అవకాశమున్నదని వైద్యులు చెప్పిరి. వారు వెంటనే దుఆ కొరకు ఇక్కడికి నాకు వ్రాసిరి. అల్లాహ్ తఆలా స్వస్థత కలిగించాలని నా సమాధానము కూడ వారికి అందెను. ఒక నెల రోజుల తరువాత వైద్యులు వారిని మరల పరిశీలించగా బ్రెయిన్ ట్యూమర్ నామరూపాల్లేవని చూచి ఆశ్చర్యానికి గురైరి. హుసేన్ గారు పూర్తిగా కోలుకోవడం అల్లాహ్ తఆలా కరుణ, దుఆల ఫలితమే.

ముబల్లిఘ్ ఇంచార్జి గనీకనాకరీ ఇట్లు వ్రాసిరి. జీవితము సమర్పించి జమాఅత్ సేవ చేస్తానని ఒక వినమ్రుడైన క్రొత్త అహ్మదీ నవయువకుడు సులేమాన్ గారు తన కోరికను తెలిపిరి. సీరాలియోన్ జామిఅ అహ్మదియ్య (ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయము)లో ప్రవేశము పొందాలని మేము సలహా ఇచ్చితిమి. వారు రాజీ పడి ఆనందముతో సన్నాహాలు మొదలు పెట్టిరి. ఇంకా అహ్మదియ్యత్‌లో చేరని వారి తల్లిదండ్రుల అనుమతి పొందుటకు వారిని మేము మిషన్ హౌజ్ పిలిపించితిమి. బాహ్యములో వారు చాలా సంతోషము వ్యక్తము చేసి అన్ని విషయములు ఆలోచించుకొని రెండు రోజుల తరువాత వస్తామని వెళ్లిపోయిరి. తిరిగి పోయిన తరువాత వారు తమ మౌల్వీ సలహా తీసుకొనిరి. అతడు వారిని రెచ్చగొట్టి మాకు వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్‌లో వాజ్యము వేయించెను. అహ్మదియ్యా జమాఅత్

సభ్యులు ముస్లిములు కారు, వీరు ఉగ్రవాదులు, ఇప్పుడు ఈ బాలున్ని ప్రేరేపించి ఉగ్రవాదునిగా మార్చుచున్నారని ఫిర్యాదు చేసెను. కనుక మేము చాలా ఆందోళనకు గురైతిమి. నాకు కూడ వారు దుఆ కొరకు వ్రాసిరి. ప్రయత్నము చేయుచు దుఆ చేయగలరు అల్లాహ్ తఆలా కరుణించునని నేను కూడ సమాధానము పంపితిని. పోలీస్ విచారణ చేసినప్పుడు జమాఅత్ పరిచయం వారికి చేయబడెను. లీఫ్ లెట్స్ కూడ అందించబడెను. అప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారము పోలీస్ కమీషనర్ వాజ్యమును కొట్టివేయడమే గాక వీరు తెలుపుచున్న ఇస్లాం నాకు ఎక్కువ మంచిగా, శాంతియుతమైనదిగా అనిపించుచున్నది. పోలీస్ కమీషనర్ ఇంకా ఇట్లనిరి. నాకు మరింత సమాచారము అందించండి. నేను కూడ ఈ జమాఅత్‌లో చేరదలచుకున్నాను.

దుఆ ఆమోదము ద్వారా అల్లాహ్ తఆలా ఏ విధముగా అహ్మదీయుల విశ్వాసములో గట్టితనము, ఖిలాఫత్ మీద నమ్మకము కలిగించునో తనకు ఎదురైన ఒక సంఘటన తెలుపుచు మాలీకి చెందిన ఇద్రీస్ తరావుడే గారిట్లు తెలిపిరి. 2008 సం॥లో ఖిలాఫత్ జూబ్లి సభలో పాల్గొంటిని. అప్పుడు నేను కోళ్ల వ్యాపారము చేసేవాడిని. నేను కోళ్లను వదిలి ఘానా వెళ్లిపోయిన తరువాత కోళ్లన్ని మరణించెను. ఏ వ్యక్తి డబ్బులతో నేనీ వ్యాపారము చేయుచుంటినో నేను అహ్మదీనని కునక అహ్మదీయుల సభకు వెళ్ళినందున కోళ్లన్ని మరణించినవని అతనికి తెలియగానే వ్యతిరేకతలో అతడు మరింత అంధుడయ్యెను. ఒక వారము రోజుల లోపు ఒక లక్షా 50 వేల ఫ్రాంక్ సీఫా డబ్బులు చెల్లించమని నేను తిరిగి వచ్చిన తరువాత నాకు సందేశము పంపెను. అప్పుడు ఈ వ్యతిరేకి నన్ను తీవ్రముగా అవమానించునని నేను చాలా ఆందోళనకు గురైతిని. నా వద్ద డబ్బులు లేకుండెను. వర్తమాన ఖలీఫా అభిమానములో నేను సభకు వెళ్లియుంటిని. కనుక అల్లాహ్ తఆలా ఏదో ఒక రకంగా ఏర్పాటు చేయాలని నేను రాత్రంతా దుఆ చేసితిని. ఒక లారీ నుండి క్రింద పడివున్న ధాన్యమును నేను సేకరించుచున్నట్లు నాకు స్వప్నములో చూపబడెను. స్వప్నములో చూపబడిన స్థలానికి వేకువజామున వెళ్లగా అక్కడ లారీ లేకుండెను. కాని ధాన్యము పడివుండెను. ధాన్యమును దగ్గరికి చేయుచుండగా నల్లటి రంగు గల ఒక ప్లాస్టిక్ సంచి లభించెను. దానిని తెరువగా ఒక లక్ష 80 వేల ఫ్రాంక్ సీఫా అందులో వుండెను. అక్కడి ప్రజలను వాకబు చేయగా రాత్రి ఇక్కడ ఒక లారీ వుండెను. అది సెనెగాల్ వైపు వెళ్లిపోయినది. నాకిక్కడ ఈ నగదు లభించినది. అది ఎవరిదో తెలిసినచో అతడు వచ్చి నాతో తీసుకెళ్లవచ్చునని నేను ప్రజలకు తెలిపితిని. కాని ఎవరు రాలేదు. అనంతరం ఆ యజమాని వచ్చి అమర్యాదగా మాట్లాడుచుండెను. అల్లాహ్ తఆలా ఏర్పాట్లు చేశాడు, నేనిప్పుడే నీ అప్పు తీర్చుతాను, సహనము వహించుమని నేనంటిని. నేను అతనికి ఆ డబ్బులు చెల్లించితిని. అనేక సంవత్సరములు గడిచినను ఇప్పటికి యజమాని ఎవరు రాలేదు.

దుఆల ఆమోదము గురించి ఈ కొన్ని సంఘటనలను నేను తెలిపితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ప్రకృతి చట్టములో దుఆ ఆమోద సామెతలు చాలా వున్నవి. ఈ చట్టము ప్రకారమే ప్రతి కాలములో అల్లాహ్ తఆలా సజీవ ఉదాహరణలను పంపెను. దుఆ ఆమోద సజీవ ఉదాహరణలలో భాగస్వామి కాదలచినచో కొన్ని నియమ నిబంధనలను తప్పక పాటించవలెను. దుఆల నియమములలో మొదటగా సత్కర్మలు చేయుము, విశ్వాసము కలిగించుకొనుము. తన విశ్వాసములను చక్కదిద్దుకొనని, సత్కర్మలు చేయకుండా దుఆ చేయు వ్యక్తి అల్లాహ్ తఆలాను పరీక్షించినవాడగును. విశ్వాసమును నమ్మకము ప్రకారము ధృఢపరచవలసిన అవసరమున్నది. దానితో పాటు అల్లాహ్ తఆలా ప్రీతి మేరకు. అతని ఆదేశముల ప్రకారము ఆచరణను మార్చుకొనుట అనివార్యము. అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు ఐదు పూటలు నమాజులు సలుపకుండా, ప్రాథమిక హక్కు చెల్లించకుండా ఇబ్బందులలో చిక్కుకొన్నప్పుడు మనము అల్లాహ్ తఆలాను గుర్తుచేసుకున్నచో, ప్రజల హక్కులు కూడ చెల్లించుట గుర్తుకొచ్చినచో భావ్యము కాదు. మొదట తమ స్థితిని మెరుగుపరచుకోవలెను. సత్కర్మలు లేనిదే విశ్వాసపరంగా మెరుగుపడడమే సరిపోదు. అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించుట, ప్రజల హక్కులు చెల్లించుటయే సత్కర్మలనబడును. అప్పుడే అల్లాహ్ తఆలా దుఆలను ఆమోదించును. అల్లాహ్ తఆలా ఆదేశముల ప్రకారము తమ జీవితములను మార్చుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ప్రార్థనలు, దుఆల హక్కును మనము సదా చెల్లించుటకు అనుగ్రహించుగాక!

నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. మొదటిది చౌధ్రి నిమతుల్లాహ్

సాహి గారిది. 15 జనవరి న కెనడాలో మృతి చెందిరి. اناللہواناالیہراجعون- చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారి తల్లి హజ్రత్ హుసేన్ బీబీ ద్వారా వారి వంశములో అహ్మదియ్యత్ వచ్చెను. వారు ఖాదియాన్ వెళ్లి బైఅత్ చేసియుంటిరి. జమాఅత్‌నకు సేవలందించు అనుగ్రహము చౌధ్రి గారికి లభించినది. జిల్లా హైద్రాబాద్ (పాకిస్తాన్) అమీర్ గా వుండిరి. జిల్లా హైద్రాబాద్ నాజిమ్‌గా వుండిరి. ఖాయిద్ ఖుద్దాముల్ అహ్మదియ్య హైద్రాబాద్‌గా వుండిరి. నాజిమ్ జాయిదాద్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య రబ్వా పాకిస్తాన్‌గా వుండిరి. బాల్యము నుండే క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ చదివేవారు. తుది శ్వాస వరకు ఇందుకు ప్రయత్నించిరి. సామూహిక నమాజ్ తప్పక చదివేవారు. దుఆల పట్ల వారికి అసాధారణ నమ్మకముండెను. ఖిలాఫత్ పట్ల వారికి అపూర్వ అభిమానముండెను. జల్స సాలానాలో పాల్గొనుటకు అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు. అతి సహనము, కృతజ్ఞాతాభావం కలిగివుండిరి. ఇతరుల బాధలను తీర్చుటకు ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. తమ మనసును అదుపులో వుంచుకునేవారు, ఎంతో నిర్మలమైన స్వభావికులు. సాధారణ వ్యాధి లేదా బాధను ఎన్నడు ప్రస్థావించలేదు. ఉద్యోగము చేస్తున్నప్పుడు వారు మంచి వేతనము పొందేవారు. కాని స్వంతముగా ఎక్కువ ఖర్చు చేసుకునేవారు కాదు. టెక్స్ టైల్ ఇండస్ట్రీలో వారికి మంచి పేరుండెను. వర్తమాన ఖలీఫాకు ఉత్తరము వ్రాయాలని సంతానమును ఆదేశించేవారు. వారికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు గలరు. అల్లాహ్ తఆలా కృపానుసారము వారు వసియ్యత్ చేసిరి. వారి స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచుగాక! వారి పుణ్యములను వారి సంతానము కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

రెండవ అంత్యక్రియ ప్రార్థన జఫ్రుల్లాహ్ ఖాన్ బటర్ కర్తూ షేఖూపూర గారిది. వీరు 9 జనవరిన మృతి చెందిరి. اناللہواناالیہراجعون- జన్మతః అహ్మదీయులు. వారి తండ్రి చౌధ్రి అల్లాహ్ దత్తా గారు 1928లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. షేఖూపూర జిల్లాలోని తమ గ్రామము కర్తులో సదర్ జమాఅత్‌గా సేవలందించిరి. తహజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా సలుపేవారు. ఐదు పూటల నమాజులు సలుపేవారు. ఖుత్బాలను క్రమం తప్పకుండా వినేవారు. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. స్వభావములో సౌమ్యముండెను. వారికి ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులున్నారు. వారి పుణ్యములను వారి సంతానము కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఏ భావన, స్ఫూర్తితో వారు తమ కుమారున్ని సమర్పించిరో అదే స్ఫూర్తితో తమ సమర్పణను చెల్లించుటకు అల్లాహ్ ఆలా అతన్ని అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా కీర్తి వీరి స్థాయి అంతస్థులను పెంచి క్షమించి, కరుణించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................